# ప్లాస్టిక్‌ను వినియోగించొద్దు

జూబ్లీహిల్స్: ప్రాణాంతకమైన ప్లాస్టిక్‌ను సాధ్యమైనంతమేరకు వినియోగించకుండా ఉంటే మంచిదని, ఒకవేళ వినియోగించినా జాగ్రత్తగా పునర్వినియోగం చేయాల్సిన అవసరమెంతో ఉందని స్వచ్ఛంద సంస్థ స్ఫూర్తి థియేటర్ నిర్వాహకురాలు పద్మిని తెలిపారు. బంజారాహిల్స్ లమకాన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్లాస్టిక్‌తో ప్రమాదాలు, పునర్వినియోగంపై పిల్లలకు ప్రత్యేక తోలుబొమ్మలాట ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పలువురు చిన్నారులు తమ తల్లిదండ్రులతో కలిసి పాల్గొన్నారు.



**తోలుబొమ్మలాట ద్వారా ప్లాస్టిక్ వినియోగంపై ప్రదర్శన**

సాక్షి హైదరాబాద్
Sun, 27 May 2018
epaper.sakshi.com/c/28994998